'సినిమాకానికి టిక్కెట్లు [illegible] యిద్దాదు సుభా' అంటూ మెరిసే కళ్ళతో లోపలకు దూకాడు కృష్ణ సూర్యుడికైనా పరీక్ష సిగ్గైన పొగ్మాలు కుర్రాడిలాగ ఉన్న అతని ఉత్సాహం పైన నీళ్ళు చిలకరించినట్లయింది సుభద్ర కిమ్మనక పోవడంతో

'నీకు సంతోషాన్ని కలిగించడంలేదా ఈ వార్త' అని రెట్టించి అడిగాడు కృష్ణ

'అబ్బ, ఉంటపిల్లాడై పోతూన్నారండీ మరీను'

'నీలా ఒక్కసారి ముసలితనం రావాలంటావా?'

'లేకపోతే యిల్లంతా ఎగరండి వచ్చన్నానా?" అని యింటిపనిలో మునిగిపోయింది సుభద్ర

అప్పటికిగాని తెలియలేదు అది వంట యిల్లని తీగబుట్టలోంచి పచ్చిమిరపకాయలు తొంగి చూస్తున్నాయి స్టెయిన్‌లెస్‌స్టీల్ సామానంతా తళతళా మెరుస్తోంది, గదిలోపడ్డ సూర్యరశ్మికి లఘు గిన్నెలు నవరిస్తున్నాడు కత్తిపీటతో కూరల చెక్కు తీస్తోంది సుభద్ర ఒక్కసారి ఏదో అని పించింది ఆ గిన్నెల్ని చెంబుల్ని చూస్తే 'ఈ గిన్నెలకీ, చెంబులకీ ఉన్న విలువ, ఆడవాళ్ళు యిస్తున్న విలువలో కొంతభాగం మనుష్యులకు యిస్తే ఎంత బాగుండును' అనిపించింది కృష్ణకు

విసురుగా బయటికి వెళ్ళిపోయాడు కృష్ణ

'వెళ్ళండి, ఉద్ధరిస్తారా ఏమిటి ? ఇదోవేషం' అని ముక్తసరిగా ముగించింది సుభద్ర

ఈలోగా పిల్లాడు రఘు పాలకు ఏడిచాడు

'నువ్వొకడివి నా ప్రాణానికి పడుకో. పగలూ నిద్రపోనియ్యవు రాత్రీ నిద్రపోనియ్యవు' అని వీపుమీద ఒకటివేసి పడుకోబెట్టింది

ఒకగంటసేపైన తర్వాత యింటికి వచ్చాడు కృష్ణ ఏవో పొట్లాలు పుచ్చుకుని 'అవి ఏమిట'ని సుభద్ర అడగలేదు

'ఇందులో ఏమున్నాయో తెలుసా?' అన్నాడు కృష్ణ కాస్సేపటి క్రిందటికోపం అంతా ఏ గాలిలో కలసిపోయాయో అన్నట్లున్నాయి ఆ మాటలు

'పెద్ద తెలియడానికేముంది ? డబ్బు తగ లేసి రఘుకి బొమ్మలో, నాకు చీరో తెచ్చి ఉంటారు—అంతేగా' అంది మామూలుగా

కృష్ణకు ఏమీ తోచలేదు ఏమిటి ఈ మనిషి తత్వం ? మూడేళ్ళబట్టీ చూస్తున్నాడు ఈ మూడేళ్ళలో కృష్ణకు అనేకసార్లు గౌరవం జరిగింది ఎన్నో బహుమతులు వచ్చాయి ఎప్పటికప్పుడు ఎంతో సరదాగా యింటికి రావడం, సుభద్ర ఒక్క విసురుతో ఆ ఉత్సాహాన్ని నీట గలపడం జరుగుతూ వచ్చింది

అసలు సుభద్ర ఎక్కువ చదువుకున్నదికాక పోయినా, ఆమెను తనకు కావలసినట్లు మలచుకోగలననే ఆశతో పెళ్ళికి ఒప్పుకున్నాడు

మనుష్యులు మిషన్లు కాదనీ, వాళ్ళను అనువుగా మలచుకోవడానికి కావలసిన ముడిపదార్థం అందరి దగ్గరా ఉండదనీ, ఆకారం ఒకటైనా ప్రతివాళ్ళూ ఒక్కొక్కళ్ళనీ తెలుసుకోడానికి యిష్టపడలేదు కృష్ణ

ఆనాళ రాత్రి కృష్ణ సుభద్రను సినిమాకు రమ్మన్నాడు 'నాకు తలనొప్పిగా ఉంది. నేను రానండి మీరు మీ స్నేహితులతో వెళ్ళండి' అంది.

'నువ్వు మాత్రం స్నేహితురాలివి ఎందుకు కాగూడదు ? సుభా, నువ్వు స్నేహితురాలు కాగలిగి నప్పుడు, నా అనుభూతిలో భాగస్వామిని కాగలిగి నప్పుడు, నాకు అంతకన్న ఏం కావాలి ?' అన్నాడు.

సుభద్ర ముఖంమీద కొంటెగా పడుతూన్న ముంగురులను మునివేళ్ళతో తమాషాగా తాకాడు

'మీ పద్ధతులు మీవి నా పద్ధతులు నావి. మీరు మీ పద్ధతులు మార్చుకుంటారూ, నావి నేను మార్చుకోవడానికి ? మీరు మహా రచయితలు. నాలాంటి చదువుకోనిదానిని చేసుకున్నారు పాపం ! అంది సుభద్ర

కృష్ణకు ఒక్కసారిగా కోపం వచ్చింది కాని కొంచెం తమాయించుకొని 'అదికాదు సుభా, మనం ఎంతహాయి గా ఉండచ్చో చూడు! నువ్వు గనక నాకు చేయూత నియ్యకపోతే నేను ముందుకు పోయేదెలా ? నే నిట్లాగే గుమాస్తాగానో, ఆఫీసరుగానో ఉండిపోవాలనా నీ ఉద్దేశ్యం ? మనిషి తలచుకుంటే చెయ్యలేనిదేముంది ? రామంచూడు? ఆ ఊళ్ళో ఎందుకూ పనికిరానివాడిగా, మూతవి రూపాయిగా చెలామణి అయ్యాడు ఒక రోజున. అతడిని ఆదరించేవాడు ఎక్కడా కనిపించలేదు. కాని అధైర్యపడ్డాడా ? లేదు కృషిచేశాడు తన విలువ చూపించాడు ప్రపంచం అతడిని నెత్తిన పెట్టుకుంది తనని చెప్పుదెబ్బలు కొట్టమంది .

'ఏరామం అండోయ్, మీ కథలో రామం సంగతా?' అని నవ్వింది సుభద్ర

పాలపొంగుపై నీళ్ళు చిలకరించినట్లయింది కృష్ణ గుమాస్తాగా బ్రతుకుతున్నమాట నిజమే కాని తను గుమాస్తాగా అయితేనేమిటి, తాపీపనివాడుగా అయితేనేమిటి, నాలుగు వేళ్ళూ నోట్లోకి వెళ్ళడంకోసం అందరూ పని చేస్తున్నట్లే తనూ పని చేస్తున్నాడు అందరూ పనిలో మునిగిపోయి మిగతా జీవితాన్ని ఖాళీతో నింపేస్తారు వాళ్ళకి ఉద్యోగమే సాధనమూ, లక్ష్యమూను ఈ విషయాన్ని ఎన్నిసార్లో సుభద్రకు చెప్పాడు కృష్ణ జీవితాన్ని ఆశలతో నింపేసి దాంట్లోంచి జీవితంతో నిండిన సాహిత్యంతో నింపాలని తపస్సు

వచ్చే ప్రతి దైన్యపు ఘడియా, ఆ తపస్సులో నీళ్ళుపోసి ఆర్పెయ్యడానికి ప్రయత్నిస్తున్నాయి

అప్పటికి సుభద్రతో ఏమీ అనకుండా బయటకు వెళ్ళిపోబోతూంటే రఘు కళ్ళు నులుపు కుంటూ లేచాడు ఒకసారి చేతుల్లోకి తీసుకుని బయటకు వెళ్ళిపోయాడు

బయటకు వెళ్ళాడన్నమాటేగాని ఏమీ తోచ లేదు చాలా వేగంగా పరుగెత్తేవాడిని బలవంతంగా ఆపుచేసినట్లనిపించింది ఆక్షణంలో

బజార్లో సుందరం కనిపించాడు కృష్ణ అదోలా ఉన్నాడు కృష్ణలో ఎప్పుడూఉండే ఉషారు లేదు

"ఏమోయ్ ముఖం వేలవేశావు?'

'నా ముఖం ఇట్లా ఉంటేనేంలెద్దూ'

'అదేమిటి యివాళ వేదాంతం చెబుతున్నావు?'

'ఫకీర్లలో కలిసిపోదామనుకుంటున్నాను'

'ఏం నాయనా, సీరియస్ నవల ఏమన్నా వ్రాస్తున్నావా ఏమిటి ?'



"సీరియస్ నవలాకాదు, డిటెక్టివ్ స్టోరీకాదు నా బ్రతుకే అట్లా ఉంది"

'చెప్పవోయ్ వన్ను యిచ్చుకుంటాడుగాని'

'ఏం చెప్పేదిరా సుందరం నా బ్రతుకు యిట్లా అయిపోయింది చివరకు ?'




చివరికేమిటి పాతికేళ్ళు లేవు—మధ్య మొద ట్లోనే ఉన్నావోయ్ యింకా
ఈ రచయితల బ్రతుకులే యింత! వాళ్ళ సాహిత్యం మహోజ్వలమూ, జీవితం మహానరక మూను అంతదాకా ఎందుకు. ఎందుకులే అని ఆపు చేశాడు


సామభూతిలేదు ప్రపంచంలో అనబోయి మింగేశాడు కృష్ణ

కృష్ణ యింకా సీరియస్‌గా ఉండటం చూసి అయితే నిజంగానే అన్నాడు సుందరం మాట పూర్తి చెయ్యకుండానే

కృష్ణ సుందరం కాలేజిమేట్స్ ఇద్దరూ ఒకే ఆఫీసులో పని చేస్తున్నారు కృష్ణ మొదటినుంచీ చాలా సున్నితమైన మనస్సు కలవాడు ఏ చిన్న

(56 వ పేజీ చూడుడు)

# తెలుగు పత్రికలన్నిటిలో 'ఆంధ్ర సచిత్ర వారపత్రిక' సర్క్యులేషన్ అధికమైనది



మన దేహంలో, ఉదరకోశంనుంచి మెదడుకుపోయే నరాలు కొన్ని ఉంటాయి చింతలతో, ఉద్రేకంతో బుర్ర వేడెక్కినప్పుడల్లా ఈ నరాలు, జీర్ణకోశం పనిచేయకుండా బిగబట్టి, రక్తనాళాలలో ఎడ్రినాలిన్ వంటి రసాయనిక ద్రవ్యాలను గుమ్మరిస్తాయి. ఎప్పుడూ పనిచేస్తూవుండే వాళ్లకి ఇది ఉపకరించినా, కాయకష్టం తక్కువైనవారికి మాత్రం ఇందువల్ల జీర్ణశక్తి ధ్వంసం అవుతుంది. వ్యాపారస్థులలో మాటికి అరవై మంది అజీర్తితో బాధపడడానికి ఇదే కారణం, ఏమైనా తినగానే నొప్పి వస్తుంది.




హ్యూలెట్స్ మిక్స్చర్ తీసుకుంటే నొప్పి వెంటనే తగ్గుతుంది. బాగా గుణం ఇస్తుంది. ఉదరకోశం లోపలివైపున ఇది కవచంలా కమ్ముకుంటుంది. కడుపులో మంట కలిగించే రసాయనిక ద్రవ్యాల తీవ్రతను అణచివేస్తుంది. ఆహారం చక్కగా కరిగి అరిగిపోవడానికి తోడ్పడుతుంది. 80 సంవత్సరాలుగా వైద్యులు దీనిని సిఫార్సు చేస్తున్నారు. పిల్లల అజీర్తికికూడా హ్యూలెట్స్ మిక్స్చర్ దివ్యంగా పనిచేస్తుంది.
అజీర్ణ విరేచనాలకు నల్లమందు కలిసిన హ్యూలెట్స్ మిక్స్చర్ వాడండి.

## "హ్యూలెట్స్ మిక్స్చర్

పుచ్చుకోవడం మొదలుపెట్టినప్పటినుంచీ నేను కుర్రంగా భోజనం చేయగలుగుతున్నాను"



సి. జె. హ్యూలెట్ & సన్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
88/ఏ. నైనియప్ప నాయక్ వీధి, మద్రాసు - 3.


# పాలపొంగు...

(9–వ పేజీ తరువాయి)

విషయానికైనా బాధపడిపోతాడు ఎదటివాళ్ళ బాధలో పడి తను ఎంత మునిగిపోయినా, వాళ్ళు తన బాధలో మునిగిపోరని, మునిగిపోవాలనుకోవటం మనకు అర్థంకాని స్వార్థమని కృష్ణకు యింకా తెలియదు

కృష్ణయొక్క సమస్య తను పరిష్కరించలేనని సుందరానికి తెలుసు ఆమాటకొస్తే కృష్ణదేకాదు, ఎవరి సమస్యా తను పరిష్కరించలేడని సుందరానికి తెలుసు ఎందువల్లనంటే ప్రతి మనిషికీ కొన్ని అభిరుచులూ అలవాట్లూ ఉంటాయి ఒక ఆలోచనాపరిధి ఉంటుంది వాట్లను దాటటానికి సాహసించడు ఎప్పుడూ తన కొచ్చిన ప్రతి సమస్యా ఆ హద్దుల్లో పరిష్కారం కావలసిందే అట్లా పరిష్కారంకాకపోయినంతమాత్రాన తన అసమర్థత ఒప్పుకోడు ఎదుటివాళ్ళ సంకుచితత్వాన్ని నిందిస్తాడు తన పరిధిని తాను దాటి ఏ విధంగా రాలేకపోతున్నాడో అదే విధమైన అశక్తతతో యితరులు కూడా నిండి ఉండవచ్చనే ఆలోచనరాదు

సుందరం కృష్ణను యింటికి తీసుకువెళ్ళాడు. తలుపు తియ్యగానే 'నాన్నా, నాన్నా' అంటూ ముద్దులొలికే రెండేళ్ళ కుర్రాడు పలకరించాడు. ఆ నవ్వు గది అంతా నిండిపోయింది

'ఇంత స్వచ్ఛంగా నవ్వగలిగితే ఎంత బాగుండును' అనిపించింది కృష్ణకు

'కూర్చోవోయ్ కృష్ణా, యిప్పుడే వస్తాను' అని లోపలికి వెళ్ళాడు సుందరం ఇటూ అటూ చూశాడు కృష్ణ ఇంకా సుభద్రను గురించే ఆలోచిస్తున్నాడు

ఇంతలోకే సుందరంభార్య రమ కాఫీ తీసుకొచ్చింది నవ్వుతూ

డ్రెస్ మార్చుకుని సుందరంవచ్చి పక్కన కూర్చున్నాడు ఆ గదిలో ఎటు జూసినా లేసులూ, ఎంబ్రాయిడరీ వర్కూ కనిపిస్తోంది

కృష్ణ వాట్లవైపే చూడటంచూసి 'అవి రమ అల్లినవే ఆమధ్య ఎంబ్రాయిడరీ నేర్చుకుందోయ్ ఏదో పరీక్ష ప్యాసైంది కూడాను అక్కడే ఉద్యోగం కూడా యిచ్చారోయ్ ఎనభై రూపాయ లిస్తారనుకో డబ్బుమాట అట్లాఉంచి చాలా ఇష్టం ఎంబ్రాయిడరీ అంటే ' అంటూ చెప్పుకుపోతున్నాడు సుందరం

' కొత్తలో హిందీ నేర్చుకోమన్నాను. లేకపోతే ఇంటర్‌మీడియట్‌కు చదవమన్నాను, నా యింటరెస్టుకొద్దీ మొదట మర్యాదగా కాదనలేదు కాని, మొత్తంమీద ఆ పనిచెయ్యలేదు నేనే కొంతకాలంఆగి 'మరి నీకు ఏదియిష్టం' అన్నాను అప్పటికే తను కుట్టి చూపించడానికి సిద్ధంగా ఉంచిన ప్లాస్టిక్ పూలసజ్జ చూపించింది 'సరే అయితే మరి చేనేత పరిశ్రమ కేంద్రంలో చేరరాదూ ?' అన్నాను నవ్వి పూరుకుంది ఒక నెలరోజులు పోయేసరికి యింట్లో కర్టెన్స్, టేబుల్ క్లాత్స్ తయారయ్యాయి.

'ఏమిటి సంగతి' అంటే 'మీమాటే పాటించా' వన్నది అప్పుడు తెలిసింది నాకు యితరుల అభి రుచుల్ని ఎట్లా గౌరవించాలో" అని ఒక్క గుక్కలో కాఫీ తాగినట్లు చెప్పుకుపోతూ ఆగాడు కృష్ణవైపు తిరిగి కృష్ణ చాలా సీరియస్‌గా ఆలో చిస్తూన్నాడు, తెగక ముడి పడక

'అదికాదోయ్, నువ్వు ఎప్పుడూ నీ అభిరు చులూ, నీ సాహిత్యం — వీట్లనుగురించి గొడవే కాని మా చెల్లెలు సుభద్ర సంగతి ఎప్పుడైనా ఆలోచించావూ' అన్నాడు సూటిగా

గుమ్మందగ్గర రమ కనిపించడంతో సుందరం ఆ మాటని ఆపాడు అక్కడే

'రమా, కృష్ణగారింటికి వెడదామా ?'

'ఓ, అట్లాగే, అంతకన్నానా ?'

ఇంత అకస్మాత్తుగా తమ యింటికి వీళ్ళు వస్తా రనుకోలేదు అందువల్ల కొంచెం కంగారుపడ్డాడు కృష్ణ తీరా యింటికి తీసుకువెడితే సుభద్ర సరిగ్గా మాట్లాడుతుందో, మాట్లాడదోనసే సంశయం మన సులో పీకుతూనేఉంది అయినా ఆలోచించే వ్యవధిమాత్రం ఎక్కడిది ?వాళ్ళు రానే వచ్చారు ఎంతో అనుమానంగా 'సుభా' అంటూ తలుపు తట్టాడు కృష్ణ 'వూ' అని తలుపుతీసింది సుభద్ర ఎదురుగా యింతమందినిచూసి కొంచెం గాబరాపడ్డ మాట నిజమేగాని వెంటనే తమాయించుకుంది నవ్వటానికి ప్రయత్నించింది

'రండి లోపలికిరండి' అంటూ ఎంతో ఆపేక్ష తెచ్చిపెట్టుకుని ఆహ్వానించింది

'కాఫీ తాగివచ్చాం కాఫీ మాత్రం యివ్వ కండేం, కోపం వస్తుంది' అంది రమ

'అయితే టీ తీసుకోండి' అని టీ కలిపియిచ్చింది

తన భార్య యింత కలుపుకోలుతనంగా ఉంటుం దని కృష్ణకు మొదటిసారిగా తెలిసింది

'రేపు మా యింటికి తప్పకుండా రావాలి సుమండీ సాయంత్రం మీకోసం నేనూ, మావారూ మా అబ్బాయీ, టీ కాచుకుని ఉంటాము' అన్నది రమ

'అంతకంటేనా' అంది సుభద్ర

హాలులో కృష్ణ, సుందరం మాట్లాడుకుంటు న్నారు లోపలనుంచి నవ్వులు వినిపిస్తున్నాయి అయిదు నిమిషాలు కలిసిఉంటేచాలు ఎంతో ఆపేక్ష గుమ్మరిస్తూ మాట్లాడుకోగలరు ఆడవాళ్ళు

రమ వాళ్ళూ వెళ్ళిపోయిన తర్వాత సుభద్ర అడిగింది తెచ్చి పెట్టుకున్న కోపంతో

'ఒక్కసారైనా తీసుకెళ్ళారూ వాళ్ళ ఇంటికి ? వాళ్ళ అబ్బాయి ఎంత బాగున్నాడండీ మన రఘు లాగ'


'అప్పుడే మీ రిద్దరూ ఫ్రెండ్స్ అయిపోయా రన్నమాట అయితే నేనంటేనేనా నీకు పడనిది ?'

'మీకు సమాధానం చెప్పడం కష్టంబాబూ' అంది

మర్నాడు రమ యింటికి వెళ్ళింది సుభద్ర బాబూ, రఘూ నవ్వుతూ, కేరింతాలుకొడుతూ ఆడుకుంటూన్నారు అవతాన వాళ్ళిద్దర్నీ పడి లేస్తే యిల్లుపీకి పందిరేసేసేలాగ ఉన్నారు చూస్తే

ప్రతివారం ఆంధ్రదేశమంతటా లక్షలమంది ఆంధ్ర సచిత్ర వారపత్రికను చదివి ఆనందిస్తూ ఉంటారు. మీ స్థానిక ఏజెంటు ద్వారా చందాదారులయితే మీ కాపీ మీకు వారం వారం నిశ్చయంగా చేరగలదు.


# నవ సుమ సమ సౌందర్యం




వసంత వన కుసుమంబులు సుందయాని అందానికి సుందర కానుక. పిగ దురిమిన మధుర సువాసిత విరులు మరులు గొలిపే మగువ సొబగును యినుమడింపవే !
వసంత నవసుమ సమ పరిమళం-హిమ పూరిత కుందసదృశ నిర్మలం - లక్మె టాల్కమ్ పౌడర్ అల దినదా మేనెల్లా సర్వశోభితం ! స్నానానంతరం లక్మె టాల్కమ్ పౌడర్ శరీరమంతటా రాసు కొని రోజల్లా చల్లగాను ఉత్సాహంతో హాయిగాను ఉండగలరు.

సౌందర్యకర హిమబిందువు

# లక్మె

లక్మె ఒక టాటా ప్రోత్సాహితము

LKY-117-TEL

దేశభాషావారపత్రికలలో సర్క్యులేషన్ ప్రకారం
'ఆంధ్రసచిత్రవారపత్రిక' ఐదవస్థానం ఆక్రమిస్తున్నది.






# పాలపొంగు..

అటూ యిటూ చూసి "మీకు ఎంబ్రాయిడరీ బాగా వచ్చనుకుంటా? ఎటుజూసినా మీరే కనిపిస్తున్నారు చెప్పద్దూ ?'

మర్నాటినుంచీ రమ దగ్గరకు ఎంబ్రాయిడరీ నేర్చుకోడానికి వెళ్ళడం మొదలెట్టింది

ఇంటిపనులు పూర్తి చేసుకుని, రఘుని పని మనిషి దగ్గర వదలి, రమ యింటికి వెడుతూ ఉండేది రమ ఎప్పుడు జూసినా తీరికగా ఉన్నట్లు కనిపించేది ఏదో పుస్తకం చదువుతూ వుండేది తను వెళ్లేసరికి

నెల తిరిగేసరికి సుభద్రకు కుట్టుపనిమీద ఆశక్తికన్న రమమీద స్నేహం పెరిగింది ఇంట్లో కర్టెన్లమీద డిజైన్లూ, రంగు రంగుల టేబుల్ క్లాతు, రఘుకు చైనీస్ డిజైనులో జుబ్బాలూ అన్నీ బాగానే ఉన్నాయి కాని కృష్ణకిమాత్రం అసంతృప్తి వదలలేదు మునుపుఉన్న రుస రుసలూ బుస బుసలూ కాస్త తగ్గాయి యిద్దరి మధ్యా.

ఇట్లాఉండగా ఒక ఆదివారంనాడు రమ సుభద్రను 'టీ' కి రమ్మని పిలిచింది రఘుతోబాటు సుభద్ర వెళ్ళింది సుభద్ర వెళ్లేటప్పటికి రమ ఏదో పుస్తకం చదువుతోంది సీరియస్‌గా

ఇంచుమించు రోజూ కలుసుకోవడంవల్ల బాగా చనువు ఏర్పడిందేమో యిద్దరి మధ్యా—అనేసింది సుభద్ర—

'మీరు కూడా రచయితో కవయిత్రో కారు కదాకొంపతీసి'

రమ సమాధానం చెప్పలేదు 'కూర్చో'మని సంజ్ఞ చేసింది రమ చేతిలో 'అనురాగం—అగాథం' అన్న నవల ఉంది ఆమె వేళ్ళు రచయిత పేరుని దాచేశాయి

కొంచెం తేరుకుని పేజీలు తిరగబడిపోకుండా పుస్తకాన్ని పట్టుకుని రమ యిట్లా అంది :

'ఇప్పుడే ఒక్క అయిదు నిముషాలు చాలా 'క్లయిమాక్సు'లో ఉంది కథ భార్యాభర్తల మధ్యన అతి చిన్న విషయాలపై గాలి దుమారాలు రేగాయి. అవి మొదట్లో ఏం చేసినట్లు కనిపించకపోయినా, రాను రాను వాట్ల ప్రభావం చూపించాయి. అన్యోన్యంగా ఉండవలసిన వాళ్ళిద్దరిమధ్యా అగాథం ఏర్పడింది . . . . 'అని మళ్ళా నవలలో మునిగిపోయింది

టీ పాయిమీద ఏదో పత్రిక పడిఉంది పేజీలు తిరగేసింది 'తెగిన రాగబంధాలు' అన్న కథ కనిపించింది ఆ కథకు ఎవరో ప్రముఖ చిత్రకారుడు బొమ్మవేశాడు భార్యా భర్తలిద్దరూ ఎడమొఖం పెడముఖం పెట్టుకుని కూర్చున్నారు. మధ్యలో పూలపందిర యిస్సురుమంటున్నట్లుంది. గబగబా కథ చదివేసింది సుభద్ర మొదటిసారిగా అంత ఉద్వేగం కలిగింది సుభద్రకు ఆ కథ తనను గురించే రాసినట్లనిపించింది రాసిన రచయిత తనకు తెలియదే. తన భర్తగాని మారు పేరుతో రాయలేదుగదా?

ఏవేవో ఆలోచనలు దొర్లాయి

'ఇంతకాలంబట్టీ తనుగాని మూర్ఖంగా ప్రవర్తించలేదుకదా. . . .'

ఒక్కసారి బుర్రలో రైళ్ళు తిరిగాయి.

అటు తను రేడియోలోంచి వచ్చే విషాద గీతాన్ని వింటున్నాడు మహా అర్థం అయినట్లుగా.

రమ పుస్తకం పూర్తిచేసి బాధగా పెట్టింది టీపాయిమీద.

'క్షమించాలి. మిమ్మల్ని 'టీ' కి పిలిచిన సంగతే మర్చిపోయాను పుస్తకంలో మునిగిపోయి.... మిమ్మల్ని.... మీతో మాట్లాడకుండా యింత సేపు ఉన్నందుకు క్షమిస్తారుకదూ....'

'ఇందులో క్షమించడానికేముందిలెండి. నేనూ పత్రికలో ఏదో కథ చదువుతున్నాను....'

'హృదయం కదిలిస్తోంది కథ.....' అని కొంచెం ఆగి 'మీరు చదివారా' అంది రమ.

ఆ పుస్తకంపైపే అదేక దీక్షగా చూస్తున్న సుభద్రకు రమ మాటలు అంతగా వినపించలేదు. అంతకన్నమిన్నగా 'అనురాగం—అగాథం' అన్న పుస్తకంపేరూ, 'కృష్ణ' అనే రచయిత పేరు నియాన్‌లైట్ల కాంతితో కనిపించాయి.

'మర్చిపోయా. మనం 'టీ' తాగాలికదూ. అంది రమ.

'ఊ......' అంది సుభద్ర.

టీ తాగిన తర్వాత ఎవరికీ మాట్లాడటానికి ఏమీ దొరకనట్లు కూర్చున్నారు.

'రేపు కుట్టుకువస్తున్నారుకదూ' అంది రమ ఏదో అది క్రొత్తవిషయమైనట్లు.

''ఊ.....' అంది సుభద్ర.

ఎంతో కాలంబట్టీ తేలని సమస్య పరిష్కారం అయినట్లు అనిపించింది ఆక్షణంలో. ★

# మనమూ–మన దేహస్థితి

(12-వ పేజీ తరువాయి)

లేరింగ్సులో డిఫ్తీరియా, టాన్సిల్‌మీద నుండి దీనికి ఏర్పడవచ్చు. లేదా, అక్కడే ఆరంభించవచ్చు. పెద్దవారిలో యీ స్థితి చాలా సకృత్తు. చిన్న పిల్లల్లోనే యీ స్థితి కనుపిస్తుంది. శ్వాసనాళానికి యీ పొర అడ్డం కలిగించి పూపిరి తీసేటప్పుడూ, విడిచేటప్పుడూ కూడా కూత వంటి శబ్దం వినిపిస్తుంది అడ్డం అధికమైనకొద్దీ. ప్రక్కటెముకల మధ్య కండరములు, పొట్టమీద కండరములూ లోపలికి పీక్కుపోతూ ఉచ్ఛ్వాస నిశ్వాసములు రెండూ ఒకేకాలం తీసుకోడం జరుగుతుంది. ఆరోగ్యస్థితిలో పూపిరి విడవడానికి పట్టే కాలం కంటె నాలుగు రెట్లు కాలం పూపిరి పీల్చడానికి పడుతుంది. ఉచ్ఛ్వాస నిశ్వాసముల మధ్య యీ రేషియో మారినప్పుడల్లా శ్వాసకోశంలో ఏదో వ్యాధి ఏర్పడిందనే అర్థం. ప్రక్కటెముకల మధ్య కండరములు లోపలికి పీక్కుపోవడం పిల్లల్లోనూ, పెద్దవారిలోనూ కూడా చాలా ప్రమాదకరమయిన లక్షణం. అది ఏర్పడగానే అతిశీఘ్రంగా వైద్యసహాయం పొందవలసి ఉంటుంది. లేరింగ్సు ముఖద్వారమును డిఫ్తీరియా పొర అడ్డగించినప్పుడు యీవిధమైన లక్షణం ఏర్పడుతుంది. క్రమంగా ఆ పొర ఆ ద్వారాన్నే మూసివేసి పూపిరే ఆడని స్థితి యేర్పడుతుంది. పాలుపడితే ముక్కువెంట, నోటివెంట బయటకు వస్తవి. అప్పుడు మామూలు డాక్టర్లు ఏమీ చేయలేరు. శస్త్రచికిత్సలో ఆరితేరినవారు ముఖ్య శ్వాసనాళమయిన ట్రాకియా కోసి అందులోనుంచి ఒక లోహనాళం పంపుతారు. పూపిరితిత్తులు పనిచేస్తున్నందున ఆ కృత్రిమ ద్వారం ద్వారా ఉచ్ఛ్వాస నిశ్వాసములు జరుగుతూ తర్వాత వ్యాధికి వైద్యం సాగించడానికి అవకాశం ఏర్పడుతుంది. అతి శీఘ్రకాలంలో యీ శస్త్రచికిత్స జరుగకపోతే మరణం తప్పదు. శ్వాసకోశానికి ఆటంకం రాగానే ధాతువులలో ఆక్సిజన్ తగ్గి శరీరం నీలమై పోతుంది.

ముక్కులో డిఫ్తీరియా ఏర్పడినప్పుడు నెత్తురుతో కలిసిన నీళ్ళ వంటి పలుచని చీమిడి ముక్కులవెంట వస్తుంది. ముక్కులలో టార్చిలైట్ వేసి చూస్తే నాసికారంధ్రం వెనుకవైపున యీ పొర కనిపించవచ్చును.

డిఫ్తీరియా పొర సకృత్తుగా చెవి బయట భాగాల్లోనూ, ఆడపిల్లల జాత్యాంగము లబిహ ప్రదేశంలోనూ (Vulva) ముడ్డిపద్ద, చర్మంమీద పుండ్లమీద ఏర్పడవచ్చును. గొంతులో ద్రవం పరీక్షించితే అందులో డిఫ్తీరియా క్రిమి కనుపిస్తుంది. కాని అక్కడ పొర కనుపించదు. టాన్సిల్ మీద తెల్లని పొర, తీవ్రమైన టాన్సిలైటిస్‌లోనూ టాన్సిలైటిస్ ఫలితంగా టాన్సిల్ చుట్టూ ఏర్పడే ఏబ్సెస్‌లోనూ, గవదబిళ్లలు వచ్చినప్పుడూ నెమ్మోనియాలోనూ మారవచ్చును. కాని ఆ వివరములు తెలుసుకోవలసింది వైద్యులు. జ్వరం, జలుబు, గొంతునొప్పి ఏర్పడగానే కంఠం పరీక్షించి చూడడం అత్యవసరం. అక్కడ ఏ రకమయిన తెల్ల పొర కనిపించినా డిఫ్తీరియా కాదు అని తేలేవరకు అది డిఫ్తీరియాగా భావించడమే కర్తవ్యము. పరీక్ష చేసేవరకూ ఆగక వైద్యుడి దగ్గరకు పరిగెత్తి వెంటనే డిఫ్తీరియా నివారక సీరమును ఉపయోగించాలి. తాత్సారం చేసినవారు దుఃఖానికి పాలుగాక తప్పదు.

డిఫ్తీరియా క్రిమి శరీరంలో నుంచి ఒక విష పదార్థం (Toxin) బయటికి వస్తుంది. దాని ప్రభావంవల్ల గుండెలో కండరములు దుర్బలములై చివరకు హృదయస్పందనమే ఆగిపోతుంది. దురదృష్టవశాత్తు యీ స్థితి గొంతులో పొర అంతరించి నయమైంది అనే స్థితిలో, రెండవ వారంలో ఏర్పడుతుంది. మొదటివారంలో కాళ్ళు చేతులు చల్లబడి నీరుచూపి, టెంపరేచరు 95 కి పడిపోయి హృదయం ఆగిపోవచ్చును. నరముల లోపలి భాగములు క్షీణించి అంగిలిలో కండరములు శక్తిహీనములై మ్రింగుతుంటే పాలు ముక్కుల వెంట వస్తవి. కంటి నరములు చెడి మెల్లకన్ను ఏర్పడవచ్చును. కంటిపాప, కాంతి భేదమును బట్టి చిన్నదీ పెద్దదీ కాకుండా వుండిపోవచ్చును. పేరింగ్సు నరములు చెడి మ్రింగడం కష్టమై మ్రింగినప్పుడల్లా దగ్గు రావచ్చును. లేరింగ్సులో కండరములు చెడి శబ్దం రాకపోవడమో, గొంతు బొంగురుపోవడమో ఏర్పడవచ్చును. కాండమును వక్షోదర భాగములుగా విభజించే, డయాఫ్రమ అనే కండరములు, ప్రక్క ఎముకల మధ్య కండరములు శక్తిహీనములై పూపిరి తీయడం, విడవడం కష్టసాధ్యం కావచ్చును. మెడలోనూ, కాళ్ళ చేతులలోనూ, కాండంలోనూ ఉన్న కండరములు శక్తిహీనములై, మెడ వాలిపోవచ్చును. రోగి కదలలేక పోవచ్చును. ఈ పై లక్షణములన్నీ వ్యాధి ఉధృతంగా ఉన్న మొదటి రోజుల్లో రావు. మొదటి వారం నుంచి 8 వ వారం వరకు ఏర్పడుతవి. అయితే లక్షణములు అంకురించిన మాసం రోజుల లోగా తగిన చికిత్సతో యీ శక్తిహీనత (Paralysis) నివారించవచ్చును. నెమోవియా చెవిలో నుంచి చీము, మూత్రాశయ రోగములు, శాశ్వతమైన హృదయ దౌర్బల్యము డిఫ్తీరియా వల్ల ఏర్పడవచ్చును.

ఒకప్పుడు డిఫ్తీరియాకు నివారణ ఉండేది కాదు. డిఫ్తీరియా అందరికీ రాదు. ఎవరిలో యీ వ్యాధి యేర్పడే స్వభావం ఉన్నదో తెలుసుకునే పరీక్షా విధానాన్ని షిక్ అనే శాస్త్రజ్ఞుడు కనిపెట్టేడు. ఈ పరీక్షతో డిఫ్తీరియాకు లొంగే స్వభావం తత్వంలో ఉన్నదని తేలినప్పుడు డిఫ్తీరియా రాకుండా ఇమ్యూనిటీ యిచ్చే ఇంజక్షను తీసుకుంటే, ఈ వ్యాధి రాదు. వచ్చినా తేలికగా వచ్చిపోతుంది. బిడ్డలకు ఆరు మాసములు రాగానే ఈ ఇంజక్షనులు యివ్వడం మంచిది.

ఈ వ్యాధి ఏర్పడిందని అనుమానము ఏర్పడగానే యాంటి డిఫ్తీరియా సీరం తగిన మోతాదులో యిచ్చివేయాలి. అది వైద్యుల పని. వెంటనే వైద్యసహాయం పొందడం అవసరం. ఆలస్యంగా వెళ్తే ఎవరు చేసేది ఏమీలేదు.

డిఫ్తీరియాసీరం, పెన్సిలిన్ బలోక్సైసిన్ అనే మందులు వచ్చేక డిఫ్తీరియాతో కలిగే మరణ సంఖ్య తగ్గిపోయింది. ఈ వ్యాధితో మరణించే వారిలో ఎక్కువమంది చికిత్స పొందనివారూ, ఆలస్యంగా చికిత్స ప్రారంభించినవారు మాత్రమే.

డిఫ్తీరియా రోగికి పరిపూర్ణ విశ్రాంతి అత్యవసరం. మంచంమీద వెల్లకిలా పరుండబెట్టి అతనిని కాపాడాలి. ఈ వ్యాధిలో అటునుంచి యిటు కదలినంతమాత్రాన హృదయం ఆగిపోయిన సందర్భా లున్నవి. డిఫ్తీరియా రోగిని ఆరు వారములు యితరులతో కలపకుండా ఉంచడం అవసరం. హైడ్రోజన్ పెరాక్సైడ్ ఒక చెమిచా గ్లాసు నీళ్ళలో వేసి పుక్కిలించడం మంచిది. ఆహారం కేవలం ద్రవరూపంలో ఉండాలి. మెడ నెప్పికి కాపడం పెట్టవచ్చును. పరిపూర్ణ విశ్రాంతి ఎనిమిది వారము లయినా అత్యవసరం. ★